



మోగిన నగారా

- సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మూడు విడతల్లో నిర్వహణ
- డిసెంబరు 11,14,17 తేదీల్లో ఎన్నికలు
- రేపటి నుంచి మొదటి విడత నామినేషన్లు ప్రారంభం
- తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్

మంచిర్యాల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు ఎట్టకేలకు మార్గం సుగమం అయింది. పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు విడతల్లో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని తాజాగా వివరాలు వెల్లడించారు. వాస్తవానికి లోక్‌సభ ఎలక్షన్లు ముగియగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, పాలనపై పట్టు సాధించేందుకు కొంత సమయం పట్టింది. దీంతో పంచాయతీ ఎన్ని కల నిర్వహణలో సంవత్సరం పాటు జాప్యం జరిగింది.

గ్రామ పంచాయతీల పాలన గత సంవత్సరం జనవరిలో ముగియగా, 20 నెలల సుదీర్ఘ సమ యం తరువాత ఎట్టకేలకు మార్గం సుగమం అయింది. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో ఒక్కసారిగా ఎన్నికల సందడి నెలకొంది. జిల్లాలో 306 సర్పంచ్ వాటి పరిధిలోగల 2680 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. సర్పంచ్ స్థానాల్లో బీసీలకు 23, ఎస్సీలకు 117, ఎస్టీలకు 29, జనరల్‌కు 137 స్థానాలను కేటాయించారు. అలాగే వార్డు సభ్యుల్లో స్థానాల్లో ఎస్సీలకు 803, ఎస్టీలకు 253, బీసీలకు 334, జనరల్ కేటగరీకి 1290 స్థానాలకు కేటాయించారు. ఎలక్షన్ షెడ్యూల్ విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ కూడా అమల్లోకి వచ్చింది.

మండలాల వారీగా ఓటర్ల వివరాలు..

మండలం	మొత్తం	పురుషులు	స్త్రీలు	ఇతరులు
బెల్లంపల్లి	23464	11625	11838	01
భీమిని	11529	5844	5684	01
భీమారం	13093	6394	6699	00
చెన్నూర్	26475	13040	13435	00
దండేపల్లి	42101	20486	21614	01
హాజీపూర్	16954	8361	8593	00
జైపూర్	30626	15278	15347	01
జన్నారం	44412	21670	22740	02
కన్నెపల్లి	15490	7614	7875	01
కాసిపేట	26472	13127	13342	03
కోటపల్లి	26990	13320	13668	02
లక్షెట్టిపేట	25227	12261	12966	00
మందమర్రి	11482	5678	5803	01
నెన్నెల	19371	9636	9734	01
తాండూర్	27757	13741	14016	00
వేమనపల్లి	15226	7568	7657	01

పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

విడత	మండలాలు	షెడ్యూల్
మొదటి విడత డిసెంబరు 11	దండేపల్లి - 31 పంచాయతీలు హాజీపూర్ - 12 పంచాయతీలు జన్నారం - 29 పంచాయతీలు లక్షెట్టిపేట - 18 పంచాయతీలు మొత్తం 90 పంచాయతీలు, 816 వార్డులు	నోటిఫికేషన్ : నవంబరు 27 నామినేషన్లు : నవంబరు 27 నుంచి 29 నామినేషన్ల పరిశీలన : నవంబరు 30 ఉపసంహరణ గడువు : డిసెంబరు 3 పోలింగ్ : డిసెంబరు 11 (సమయం ఉదయం 7 నుంచి మధ్నాహ్నం 1 వరకు)
రెండో విడత డిసెంబరు 14	బెల్లంపల్లి - 17 పంచాయతీలు భీమిని - 12 పంచాయతీలు కన్నెపల్లి - 15 పంచాయతీలు కాసిపేట - 22 పంచాయతీలు నెన్నెల - 19 పంచాయతీలు తాండూర్ -15 పంచాయతీలు వేమనపల్లి -14 పంచాయతీలు మొత్తం 114 పంచాయతీలు, 996వార్డులు	నోటిఫికేషన్ : నవంబరు 30 నామినేషన్లు : నవంబరు 30 నుంచి డిసెంబరు 2 నామినేషన్ల పరిశీలన : డిసెంబరు 3 ఉపసంహరణ గడువు : డిసెంబరు 6 పోలింగ్ : డిసెంబరు 14 (సమయం ఉదయం 7 నుంచి మధ్నాహ్నం 1 వరకు)
మూడో విడత డిసెంబరు 17	భీమారం - 11 పంచాయతీలు చెన్నూరు - 30 పంచాయతీలు జైపూర్ - 20 పంచాయతీలు కోటపల్లి - 31 పంచాయతీలు మందమర్రి - 10 పంచాయతీలు మొత్తం 102 పంచాయతీలు, 868 వార్డులు	నోటిఫికేషన్ : డిసెంబరు 3 నామినేషన్లు : డిసెంబరు 3 నుంచి 5 నామినేషన్ల పరిశీలన : డిసెంబరు 6 ఉపసంహరణ గడువు : డిసెంబరు 9 పోలింగ్ : డిసెంబరు 17 (సమయం ఉదయం 7 నుంచి మధ్నాహ్నం 1 వరకు)

మొదటి విడత ఎన్నికలు..

గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలకు సం బంధించి ఈ నెల 27 నుంచి నామినేషన్లు స్వీకరణ ప్రారంభం కానుండగా, అదే రోజు ఓటర్ల జాబితా ప్రదర్శన, 29న నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ, 30న నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన అభ్యర్థుల జాబితా విడుదల, డిసెంబరు 1న అప్పీళ్లకు గడువు, 2న అప్పీళ్ల పరిష్కరణ, 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు, అభ్యర్థుల తుది జాబితా విడుదల, 11న ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతల ప్రకటనతోపాటు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ.

రెండో విడత..

ఈ నెల 30న నామినేషన్లు స్వీకరణ ప్రారంభం, ఓటర్ల జాబితా ప్రదర్శన, డిసెంబరు 2న నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ, 3న నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన అభ్యర్థుల జాబితా విడుదల, 4న అప్పీళ్లకు గడువు, 5న అప్పీళ్ల పరిష్కరణ, 6న నామినేషన్ల ఉపసంహరణ గడువు, అభ్యర్థుల తుది జాబితా విడుదల, 14న ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతల ప్రకటన, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ.

మూడో విడత...

డిసెంబరు 3వ తేదీన నామినేషన్లు స్వీకరణ ప్రారంభం, ఓటర్ల జాబితా ప్రదర్శన, 5న నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ, 6న నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల జాబితా విడుదల, 7న అప్పీళ్లకు గడువు, 8న అప్పీళ్ల పరిష్కరణ, 9న నామినేషన్ల ఉపసంహరణ గడువు, అభ్యర్థుల తుది జాబితా విడుదల, 17 తేదీన ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతల ప్రకటనతోపాటు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ చేపడతారు.

మండలాల వారీగా ఎన్నికలు...

సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జిల్లాలోని వివిధ మండలాల్లో మూడు

మిగతా 7లో

మహిళలతోనే సమాజం అభివృద్ధి

కలెక్టర్ కుమార్ దీపక్



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న కలెక్టర్, డీఆర్‌డీవో

లక్షెట్టిపేట, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మహిళల అభివృద్ధితోనే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. లక్షెట్టిపేట పట్టణంలోని ఎంపీడీవో మీటింగ్ హాలులో మంగళవారం మహిళలకు ప్రభుత్వం అందించే వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధే లక్ష్యంగా పలు పథకాలను కూడా ప్రవేశపెడుతోందన్నారు. అందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఈవడ్డీ లేని రుణాలను అందజేస్తుందన్నారు. ఇప్పుడు మంచిర్యాల నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు కోటి 43లక్షలకు పైచిలుకు రుణాలకు కేటాయించిందన్నారు. మహిళలు రుణాలతో ఆర్థికంగా లబ్ధిపొందాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు అయిన చెక్కులను డీఆర్‌డీవో కిషన్‌తో కలిసి పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి అవినాష్‌తో పాటు మూడు మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, ఐకేపి ఏపీఎంలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్

లక్షెట్టిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్రం ఇచ్చిన నిధులతోనే గ్రామాలు అభివృద్ధి పథంలో ఉన్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల దృశ్యా పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్స్‌లో మంగళవారం దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల బీజేపీ నాయకులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు తీరని నష్టం జరిగిందని కాంగ్రెస్ పార్టీలో బీసీ మంత్రులు ఉండి రిజర్వేషన్లలో బీసీలను బిచ్చగాళ్లకంటే హీనంగా చూస్తూ రిజర్వేషన్లను కేటాయించారని మండి పడ్డారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిస్తే కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తీసుకువస్తూ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చెందే దిశగా ఉంటుందన్న విషయం ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానన్న కాంగ్రెస్ పార్టీ జిల్లాలో బీసీలకు కనీసం 8శాతం కూడా కల్పించలేదన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, నాయకులు కృష్ణమూర్తి, నరేష్‌చంద్, రమేష్ చంద్ పాల్గొన్నారు.

వందేమాతరం సామూహిక గీతాలపన

మందమర్రిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జాతీయ రహ దారి మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, గోదావరిఖని నాలుగురోడ్ల కూడలి రోడ్డు వద్ద బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో వందేమాతరం సామూహిక గీతాలపన కార్యక్రమం నిర్వహించారు. వందేమాతరం 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బియ్యాల సతీష్‌రావు, బీజేపీ మంచిర్యాల ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్‌లు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈకార్యక్రమంలో నాయకులు డీవీ దీక్షితులు, నరేశ్, రాజమల్లు, మోహన్, రవిసాగర్, వినయ్, శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్, శేఖర్, రమేశ్ పాల్గొన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం



మహిళలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వినోద్, సబ్‌కలెక్టర్ మనోజ్

బెల్లంపల్లి, నవంబరు25 (ఆంధ్రజ్యోతి): కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మండలంలోని కన్నాల రైతువేదికలో జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కులను అందజేసి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే కుటుంబంసైతం ఆర్థిక అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం మహిళల అభివృద్ధికి సమగ్ర ప్రోత్సాహక కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను తీసుకొస్తుందన్నారు. వడ్డీ రహిత రుణాలతో మహిళలు వివిధ వ్యాపారాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ క్రిష్ణ, నాయకులు నాతరి స్వామి, రాంచందర్, డీఆర్‌డీఏ అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఐక్యతతో రాజ్యాధికారం..

మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్

నస్పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఐక్యతతోనే బహుజన రాజ్యాధికారం సుసాధ్యం అవుతుందని తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్ అన్నారు. నస్పూర్ పట్టణంలోని గోదావరి కాలనీ కార్మిక క్షేత్రంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపాలన్నారు. వచ్చే ఎన్నికలల్లో ఈ వర్గాలకు అధిక శాతం సీట్లను కేటాయించి అవినీతి రహిత సమాజ నిర్మాణానికి తమ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సిద్దం కుమార్, భువనగిరి జిల్లా అధ్యక్షుడు గౌర బీరన్న, జిల్లా నాయకులు మడకం ప్రసాద్, నరసింహారావు, వెంకన్న, కళా బృందం నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కాళీమాత ఆలయంలో డీసీపీ పూజలు



డీసీపీ భాస్కర్‌ను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : లోకమాత కాళిమాత చూపు సర్వజనులపై ప్రసరించాలని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. మంగళ వారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో కాళిమాత మందిరాన్ని ఆయన సందర్శించి పూజలు చేశారు. ఆలయాన్ని సుందరంగా ఏర్పాటు చేసిన నల్ల కోటమ్మ లక్ష్మయ్య ట్రస్టు అధినేత చైర్మన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్ల శంకర్, సహాయకులు పెట్టం తిరుపతిలను అభినందించారు. అనంతరం ఆలయ నిర్వహకులు డీసీపీని సన్మానించారు. ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో జరిగే మహాచండీ హోమం 108 కళశాల ప్రత్యేక పూజలను తిలకించారు. ఈ కార్యక్రమంలో అఘోర అయ్యగార్లతో, భూవిరాళాదాత అర్కాల విజయ, హిందూ ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు దబ్బెట తిరుపతి, మల్లేష్ , సంపత్, రవి, విజయ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నస్పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దని డిమాండ్ చేస్తూ నస్పూర్‌లోని కలెక్టరేట్ ఎదుట బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేసి వినతి ప్రతం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎస్‌సీ సంస్థ హెల్త్ పరీక్షలు రద్దు చేయాలని, భవన నిర్మాణ రంగంలో వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని జీవో నంబరు 12ను సవరించి కార్మికుల బోర్డు నుంచి సంక్షేమ పథకాలను అందించాలన్నారు. నాలుగు స్కీంలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నం. 12ను జూలైలో విడుదల చేసిందన్నారు. తక్షణమే సీఎస్‌సీ పరీక్షలను రద్దు చేసి కార్మికులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు, బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ జిల్లా కార్యదర్శి జాడి పోశం, అధ్యక్షుడు వెంకన్న, నాయకులు రాజేష్, వెంకన్న, రాజు, లింగన్న, సత్తన్న, కొమురయ్య, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

రక్షణతో పాటు సేవా కార్యక్రమాలు

మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్



వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వేమనపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రజల రక్షణతో పాటు నిరుపేదలకు సేవా కార్యక్రమాలు అందించడంలో పోలీసులు ముం దుంటారని డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. మంగళవారం వేమనపల్లి ఆశ్రమం ఉన్నత పాఠశాల ఆవరణలో పోలీసులు మీకోసం కార్యక్ర మంలో భాగంగా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ ప్రజల మాన ధన రక్షణకు పోలీసులు 24 గంటలు పని చేస్తున్నారని అలాగే మారు మూల గ్రామాల్లోని పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే గతంలో కూడ అనేక సార్లు పేద ల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కంటి చూపు మందగించిన వృద్ధులకు వైద్యులచే కంటి పరీక్షలు చేయిస్తున్నామని అవసరమైనవారికి శస్త్ర చికిత్సలు కూడ చేయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతకుముందు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మంచిర్యాల పవన్ ఆప్టికల్స్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో వైద్యుల పర్యవేక్షణలో సుమారు 150 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 64 మందికి శస్త్ర చికిత్స చేసేందుకు ఏర్పాట్లు చేయనున్నామని డీసీపీ పేర్కొన్నారు. ప్రజలకు పోలీసులు ఎల్లవేళలా అంగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఒకప్పుడు ఈ ప్రాంతం మావోయి స్టు ప్రభావిత ప్రాంతంగా ఉండేదని ఇప్పుడు ప్రజలు ప్రశాంత మైన జీవనం సాగిస్తున్నారంటే అందుకు పోలీసుల కృషి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్, స్థానిక ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

నస్పూర్‌లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో యాదయ్య

నస్పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణం సీసీసీలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో బుధవారం నుంచి జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన-2025-26, ఇన్‌స్పైర్ అవార్డు ప్రదర్శన -2024-25 సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం కానుంది. ఈ నెల 26 నుంచి 28 వరకు వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లును జిల్లా విద్యా శాఖ అధికారులు పూర్తి చేశారు. సీసీసీలోని ప్రైవేట్ పాఠశాల వేదికగా నిర్వహించే బాల వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యా శాఖ ఆధ్వర్యంలో 18 కమిటీలను ఏర్పాటు చేసి ఏర్పాట్లు చేపట్టింది. ప్రదర్శనలు, సెమినార్, అతిథుల ఆహ్వానం, రిజిస్ట్రేషన్, బాల బాలికల వసతి, క్రమ శిక్షణ, ఆహ్వాన వేదిక నిర్వహన, ఆరోగ్య, ప్రథమ చికిత్స బహుమతుల పంపిణీ, తదితర సౌకర్యాల నిర్వహణ బాధ్యతల కమిటీలకు అప్పగించారు. బుధవారం సీసీసీలో ప్రారంభం కానున్న జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులు హాజరు కానున్నారు.

- **అన్ని ఏర్పాటు పూర్తి చేశాం : డీఈవో యాదయ్య**

నస్పూర్‌లో బుధవారం నుంచి ప్రారంభమైయ్యే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం సన్నాహక సమావేశం డీఈవో యాదయ్య ఆధ్వర్యంలో జరిగింది. ప్రదర్శన నిర్వహణ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. ఉపాధ్యాయులు, ప్రదర్శనలు, సెమినర్ నిర్వహించడం, ఫిజికల్ డైరెక్టర్ల ద్వారా క్రమశిక్షణ, పర్యవేక్షణ, విద్యార్థుల భద్రత, తదితర అంశాలపై సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ సైన్స్ మేళాకు అన్ని ఏర్పాట్లను చేవామన్నారు. ఈ ప్రదర్శనలకు మేధావులైనా బాల శాస్త్రవేత్తలు సిద్ధం కావాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి (డీఎస్ఓ) రాజగోపాల్, మండల విద్యాధికారి పద్మజాలతో పాటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీసీ జేఏసీ నాయకుల నిరసన ర్యాలీ

చెన్నూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీసీ జేఏసీ నాయకులు స్థానిక జలాల్ పెట్రోలు బంక్‌నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. రిజర్వేషన్‌ల జాబితాను దహనం చేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. బీసీ జేఏసీ నాయకుడు సిద్ది రమేష్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న స్థానికులు

నస్పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్‌లోని సీతారాంపల్లిలో ఇసుక ట్రాక్టర్ల రాకపోకల కారణంగా విపరీతమైన దుమ్ము వస్తుందని స్థానికులు మంగళవారం అడ్డుకున్నారు. తాళ్ళపల్లి ఇసుక రీచ్‌ను ప్రారంభించగా అన్‌లైన్ ద్వారా బుక్ చేసుకుని ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. సీతారాంపల్లి వద్ద ట్రాక్టర్లు వేగంగా ప్రయాణించడంతో దుమ్ముతో ఇరువైపుల ఉన్న ఇళ్ళ పరిసరాలు దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నమని స్థానికులు తెలిపారు.

నాలాలో పడి బాలుడు మృతి

హాజీపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నంనూర్ ఆర్అండ్ ఆర్ కాలనీకి చెందిన కమ్మం రాజ్‌కుమార్ (15) అనే బాలుడు నాలాలో పడి మంగళవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో రోడ్ నంబర్ 5 లోని నాలాలో చేపలు పట్టడానికి దిగిన రాజ్‌కుమార్‌కు ఫిట్స్ రావడంతో నాలాలో ప్రవహిస్తున్న నీటిలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ స్వరూప్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. రాజకుమార్ తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

కాసిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వెంకటాపూర్ పంచాయతీలోని లక్ష్మీపూర్‌లో కుంరం జలపతికి సంబంధించిన గుడిసె సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. పంక్చర్ కొట్టు నిర్వహిస్తున్న జలపతికి షార్ట్‌సర్క్యూట్‌తో కంప్రెషర్‌తో పాటు బట్టలు పూర్తిగా కాలిపోయాయి. నిరుపేద కుటుంబానికి చెందిన తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు. అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించారు.

నంబాలలో బాలిక అదృశ్యం


మహన్విత

దండేపల్లి నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం నంబాల గ్రామానికి చెందిన శనిగారపు మహన్విత (7)అనే బాలిక సోమవారం రాత్రి అదృశ్యం అయింది. సోమవారం సాయంత్రం మహన్విత ఇంటి దగ్గర పిల్లలతో ఆడుకుంటూ రాత్రి 7గంటల సమయంలో కనిపించకుండా పోయింది. తల్లిదండ్రులు రాత్రి వరకు ఊరు వాడ గాలించినా ఆచూకీ తెలియలేదు. మంగళ వారం బాలిక తండ్రి శేకర్ స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి, దండేపల్లి తహసీనోద్దీన్ సంఘటస్థలానికి చేరుకోని ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇరుగు పోరుగు వారిని వారు విచారించారు. ఎలాంటి ఆధారం దొరకకపోవడంతో వెంటనే డాగ్ స్క్వాడ్ తెప్పించి గ్రామంలో వెలికించి పాప ఆచూకి దోర్లకలేదు. దీనిపై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు వారు తెలిపారు. గ్రా మంలో పలువురు అనుమానితులను కూడా విచారిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి సురక్షితంగా తిరిగి రావాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

పెరిగిన కూరగాయల ధరలు



జిల్లా కేంద్రంలో కూరగాయల ధరలు ఇలా..

కిలో	రూ.లలో
టమాటా	80
గోబి	100
ఆలుసంద	100
బెండ	100
చిక్కుడు	100
క్యాప్సికం	100
బీరకాయ	80
వంకాయ	80
పాలకూర	100
తోటకూర	100
కాకరకాయ	100
బబ్బర్లు	100
మునగ	200

- ఏం కొనాలన్నా కిలో రూ. 100కు పైమాటే
- పేద, మధ్యతరగతి ప్రజలు బెంబేలు

వాంకిడి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. ఏదీ కొందమన్నా కిలో రూ. 100కుపైగా పలుకుతన్నాయి. ఏం కొనెటట్టు లేదు...ఏం తినేటట్టు లేదు. అన్నట్లుగా ఉంది సామాన్యుల పరిస్థితి. ఎట్టణ ప్రాంతాలే కాకుండా పల్లెల్లో సైతం ప్రస్తుతం కూరగాయలు కొనే పరిస్థితి లేదు. తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు కూరగాయల పంటలు దెబ్బ తినడంతో దిగుబడులు భారీగా తగ్గాయి. దీంతో ప్రజల అవస రాలకు సరిపడా కూరగాయలు అందుబాటులో లేకపోవడంతో మార్కెట్లో ధరలు అమాంతం పెరిగాయి. గత వారం క్రితం ఉన్న ధరలు ప్రస్తుతం రూ. 20కు పెరిగాయి.

గత నాలుగు రోజుల క్రితం రూ. 40 కిలో ఉన్న టమాట ప్రసుత్తం రూ. 80కి చేరింది. చిక్కుడు, పచ్చిమిర్చి, కాకరకాయ, క్యాబేజీ, బెండకాయ, క్యాప్సికం, పాలకూర, తోట కూర ఇలా అన్నింటికి ధరలు వందరూపాయలకు పైగా పలుకుతున్నాయి. జిల్లాలో కూరగాయల సాగు కూడా ఎక్కువగా లేకపోవడంతో కూరగాయల ధరలు రోజు రోజుకు అమాంతం పెరుగుతున్నాయి. దీనికి తోడు ఈ వాన కాలంలో భారీ వర్షాలు కురియడంతో చాలా చోట్ల పంటలు దెబ్బతిన్నాయి. చేతికొచ్చే దశలో ఉన్న కూరగాయలు, ఆకుకూరల దిగుబడిపై తూఫాన్ తీవ్ర ప్రభావం చూపింది.

తగ్గుతున్న సాగు..

జిల్లాలో ఏటేటా కూరగాయల సాగు తగ్గుతోం ది. జిల్లా వ్యాప్తంగా 4.48 లక్షల ఎకరాలు వివిద పంటలు సాగవుతుండగా అత్యధికంగా 3.30 లక్షల ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నారు. కేవలం 7.800 ఎకరాల్లో మాత్రమే కూరగాయల సాగు ఉంది. ఆ తర్వాత కంది, వరి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. రైతులు వాణిజ్య పంటలకే ప్రాధాన్యత ఇస్తుండడంతో కూరగాయల పంటల సాగుపై రైతులు మక్కువ చూరడంలేదు. జిల్లాలో కూరగాయల సాగు అత్యధికంగా లేకపోవడంతో ఇతర ప్రాంతాల ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకో వాల్సి రావడంతో కూరగాయ ధరలు భగ్గుమంటున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతున్నది.

సామాన్యులపై తీవ్ర ఆర్థిక భారం

రోజు రోజుకు పెరుగుతున్న ధరలు సామన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. ప్రతి కూరలో టమాటా తప్పని సరి ఉంటుంది. ప్రస్తుతం టమాటా ధర రూ. కిలో 80 పలుకు తుండగా పచ్చి మిర్చి కిలో రూ. 120 ఉంది. వంటకాల్లో ఇవి రెండు తప్పని సరికావడంతో కూరల్లో టమాట, పచ్చి మిర్చి వాడకంకూడా తగ్గించే పరిస్థితులు వచ్చాయి. కూరగాయలు కొందామని మార్కె ట్‌కు వెళ్తే ఒకరి, రెండు రోజులకు సరిపడా కూర గాయాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నామని ప్రజలు చెబుతున్నారు.

ధరలు విపరీతంగా పెరిగాయి..



చిందం రాజు- వాంకిడి

గత వారు రోజుల కిందటి వరకు కూరగాయలు కొంచేం తక్కువ ధరలోనే దిరికాయి. ఈ వారం పది రోజుల నుంచి విపరీతంగా ధరలు పెరిగాయి. ఏ కూరగాయ కొందామన్నా కిలో రూ. 100కు పైనే ఉంది. రోడ్ల పక్కన పెట్టి అమ్మె వారి దగ్గర ఇంకా ఎక్కువగా ధరలు ఉంటున్నాయి. ఎండా కాలంలో పలికే ధరలు ఇప్పుడు పలుకుతున్నాయి. ధరలు ఇలాగే ఉంటే రోజు కూలీ చేసుకుని బతికే వాళ్లకు కష్టమే.

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

జైనూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యతి): చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జైనూర్ సీఐ రమేశ్ అన్నారు. మండలంలోని జైనూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు (హెచ్‌టీయూ) హ్యూమన్‌ట్రాఫిక్ యునిట్, షీ టీం అధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యారినులు, మహిళలు సమస్యలు ఎదుర్కో న్నప్పుడు డయల్ 100కు, లేదా షీ టీం హెల్ప్ లైన్ నంబరు 87126705664ను సంప్రదించాలని సూచించారు. కార్యక్ర మంలో లింగాపూర్ ఎస్సై గంగన్న, దినేష్, పాఠశాల హెచ్‌ఎం పార్వతీబాయి పాల్గొన్నారు.

లింగాపూర్, (ఆంధ్రజ్యోతి): ప్రజల రక్షణే పోలీసుల లక్ష్యమని సీఐ రమేశ్, లింగాపూర్ ఎస్సై గంగన్న అన్నారు. మండలంలోని మామిడిపల్లి కోలాంగూడా, చిన్నదాంపూర్, జాముల్‌ధర తదితర ఆదివాసీ గ్రామాల్లోని సుమారు 150 మంది నిరుపేదలకు పోలీసులు మీ కోసంలో భాగంగా మంగళవారం దుప్పట్లు అందజేశారు.

మహాసభకు తరలిరావాలి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో ఈ నెల 28న నిర్వహించే పీడీఎస్‌యూ జిల్లాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి కోరారు. స్థానికంగా నాయకులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కోటేశ్వర్, అయ్యూబ్‌ఖాన్, సమీర్, మల్లేష్, ఆకాష్, వెంకటేష్, గణేశ్ పాల్గొన్నారు.

మహిళలందరికీ చీరలు అందజేయడమే లక్ష్యం


ఆసిఫాబాద్‌లో చీరలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మహిళలందరికీ చర్యలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మహిళకు చీర అందించే లక్ష్యంతో 1.11 లక్షల చీరలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో చీరల పంపణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మహిళా శక్తి ఎంతో గొప్పదని కొనియాడారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలు తిరిగి చెల్లింపులు ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లాలో 98 శాతం తిరిగి చెల్లింపు జరగడమే దీనికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు వృధా చేయకుండా ఉపయోగించుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలలో 16 నుంచి 18 సంవత్సరాల కిశోర బాలికలను కూడా చేర్చుకోవడానకిఇ తీసుకున్న నిర్ణయం హర్షిందగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ అలీబీన్ అహ్మద్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, శ్రీదేవి, డీపీఎం యాదగిరి, పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): విజ్ఞాన శాస్త్రం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని ఒక రోజుతో పూర్తిగా తెలుసుకోలే మని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉనత పాఠశాలలో జిల్లా ఇన్‌చార్జి డీఈఓ దీపక్ తివారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పేర్ మనాక్‌కు ఛైర్మన్ హోదాలో ముఖ్య అతిథిగా హాజరై సీవీ రామన చిత్రపటానికి ఊల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం అనేది ఒక రోజుతో అర్థమయ్యేది కాదన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో అపజయం అనేది వస్తుందన్నారు. ఐన్స దీనిని ఎప్పుడు నేర్పుతుందని చరిత్రలో ఎంతో మంది శాస్త్రజ్ఞులు తమ ప్రయోగాలలో ఒకే సారి విజయవంతమైన వారు ఎవరు లేరన్నారు. జిల్లా వ్యాప్తంగా 300 ప్రదర్శనలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవాజీ, మధుకర్, శ్రీదేవి, రాందాస్, ప్రభాకర్, హనుమంతు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సముచిత న్యాయం


జైనూర్‌లో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

-జైనూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని వర్గాలతో పాటు పార్టీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేస్తామని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నా రు. జిల్లా సరిహద్దులో గల మండలంలోని జంగాం ఘాట్ వద్ద మండల నాయకులు, కార్యకర్తలు ఆత్రం సగుణక్కకు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుగుణక్క హనుమాన్ ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాము నాయక్ తాండా (ఆశపెల్లి) నాయకులు, గ్రామస్థులు డీసీసీ అధ్యక్షురాలికి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం జంగాం, ఉషేగాం, పొచంలొద్ది, మీదుగా పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహిం చారు. బస్టాండ్ కూడలిలో నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు కుమరంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలను కలుపుకుని వెళుతూ జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ముఖ్యంగా డీసీసీ మాజీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావుకు కాంగ్రెస్ పార్టీలో అపారమైన అనుభవం ఉందని, విశ్వప్రసాద్ రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నియోజక వర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్ సహకారంతో పని చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని పంచాయతీలలో పార్టీ బలపరిచే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం డీసీసీ పదవిని కట్ట బెట్టిందని చెప్పారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వారి సూచనల మేరకు పార్టీని జిల్లాలో బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడిమెత విశ్వనాథ్, వైస్ ఛైర్మన్ బానోత్ జైవంత్‌రావ్, పార్టీ మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ ముకీద్, ఉపాధ్యక్షులు పెందుర్ ప్రకాష్, మాజీ ఉపాధ్యక్షులు చిర్లే లక్ష్మణ్, షేక్ రషీద్, మాజీ సర్పంచులు కనక ప్రతిభ, రాథోడ్ సవిత రాందాస్, డైరెక్టర్లు లింగు, పంద్ర షేకు, నాయకులు మేస్రాం అంబాజీ, బాబర్, కోట్నాక దౌలత్‌రా వ్, హైమద్, వసీం, ఆడ అమృత్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షురాలి ఆత్రం సుగణ అన్నారు. డీసీసీ అధ్యక్షురాలుగా నియామకమైన ఆత్రం సుగణ మొదటి సారిగా మంగళవారం పుల్లారా గ్రామానికి రావడంతో గ్రామస్థులు, ఆదివాసీలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుడ్మేత యశ్వంత్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం శంకర్, మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, సుద్దాల శ్రీనివాస్, గేడం శ్రీనివాస్, దేవిదాస్, రాము ఆరిఫ్, సోయం మోతిరాం, గ్రామస్థులు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన ఆత్రం సుగుణక్కను మంగళవారం కెరమెరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో సన్మానించారు. అంతకు ముందు ఆమె మండల కేంద్రంలోని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ మునీర అహ్మద్, నాయకులు కుసుమ్‌రావు, లక్ష్మణ్‌రావు, జగన్నాథ్‌రావు, తులసీరాం, ఉత్తంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య


శ్రీలత(ఫైల్)

వాంకిడి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని బంబార గ్రామానికి చెందిన నీలం శ్రీలత(31) సోమవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నీలం శ్రీలతకు ఐదేళ్ల క్రితం జగిత్యాలకు చెందిన యువకుడితో వివాహమైంది.. కుటుంబ కలహాలతో వీరిద్దరికి విడాకులు అయ్యాయి. ఇటీవల జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన పేర్ల రజిత్‌తో పెళ్లి కుదిరింది. ఈ నెల 23న షేర్ల రజిత్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మొదటి సారి విడాకులు కావడం రెండో సారి పెళ్లి కుదిరినప్పటికీ కాబోయే భర్త ఆత్మహత్యకు పాల్పడడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో దూలానికి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి సత్తెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

రెబ్బెన నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం నంబాల గ్రామంలో మంగళవారం పేకాట రాయుళ్లను పట్టుకున్నట్టు రెబ్బెన ఎస్సై వెంకట కృష్ణ తెలిపారు. తమకు అందిన పక్కా సమాచారం మేరకు నంబాల గ్రామానికి వెళ్లగా, గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురికి పట్టుకుని వారి నుంచి రూ.1500 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గ్రామాల్లో పేకాడుతున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కేంద్రం లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలి



కేకే5 గని వద్ద నిరసన తెలియజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

మందమర్రిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఉద్యోగ వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మందమర్రి ఏరియాలోని అన్ని గనుల డిపార్టుమెంట్ల వద్ద కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు. ఉద్యోగులకు నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సలేంద్ర సత్యనారాయణ, మేడిపల్లి సంపత్, రాంశెట్టి నరేందర్, బీమనాధుని సుదర్శన్‌లు మాట్లాడుతూ ఈ లేబర్‌కోడ్‌లను ప్రతిపాదన పెట్టినప్పుడే దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలన్ని వ్యతిరేకించాయన్నారు. దీనితో కేంద్రం వెనక్కి తగ్గిందని ఐదు సంవత్సరాలు అమలు చేయలేదని తెలిపారు. అనంతరం ఏరియాలోని కేకేఓసీ, ఏరియా స్టోర్ వర్క్స్‌షాపు, సివిల్ డిపార్టుమెంటుతో పాటు కాసిపేట, కాసిపేట2, శాంతిఖనిగని కూడ నిరసన చేపట్టి అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మిక జేఏసీ నాయకులు కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, సోమిశెట్టి రాజేశం, బిక్షపతి, హనుమాండ్ల ప్రసాద్, వీరా రెడ్డి, తాళ్లపెల్లి సారయ్య, సంకె వెంకటేశ్, ఎగ్గడి రాజేశ్వర్‌రావు, ముల్కల పల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లపై కార్మికులు భగ్గుమన్నారు. పలు యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, ఓసీపీలపై నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. లేబర్ కోడ్ల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొట్టె కిషన్ రావు, మోత్కూరి కొమురయ్య, రాచర్ల చంద్రమోహన్, ఐఎన్‌టీయూసీ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, గరిగె స్వామి, టీబీజీకేఎస్ నాయకుల బండి రమేష్, పానుగంటి సత్తయ్య, వెంగళ కుమారస్వామి, సీఐటీయూ నాయకుడు బానేష్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సింగరేణి ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శ్రీరాంపూర్‌లో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి రాజన్న, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు తిరుపతి రెడ్డి, టీఎస్‌యూఎస్ రాష్ట్ర నాయకుడు జైపాల్, ఎస్‌సీసీడబ్ల్యూయూ డివిజన్ నాయకులు అప్పారావు, శంకర్, సుధాకర్, సమ్మయ్య, వెంకన్న, సురేష్, రాంబాబు, సత్తెక్క, మల్లేశ్వరి, శారద, శిరీష, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, (ఆంధ్రజ్యోతి): కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా శాంతిఖనిగనిపై కార్మిక సంఘాల నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మణిరాం సింగ్, ఎండీ చాంద్‌పాషా అంబాల మహేందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం కైరిగూడ ఓపెన్ కాస్టుపై నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు తిరుపతి, బయ్యా మొగిలి, శైషశైనా రావు, వెంకటేశ్వర్లు, వెంకటేష్, కిరణ్, భాస్కరచారి, నారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీరాంపూర్‌లో లేబర్‌కోడ్ ప్రతులు దహనం చేస్తున్న జేఏసీ నాయకులు


కైరిగూడ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

మహిళ అక్రమ రవాణా కేసులో ఒకరికి పదేళ్ల జైలు శిక్ష

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళను అక్రమ రవాణా చేసిన కేసులో ఒక నిందితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష, ముగ్గురి నిందితులకు ఐదు సంవత్సరాలు జైలు శిక్షను ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం...జిల్లాలోని తిర్యాణి పోలీసు స్టేషన్ పరిధిలో ఒక మహిళను అక్రమ రవాణా చేసిన కేసులో నలుగురు నిందితులుగా ఉన్నారు. వీరిపై నేరం రుజువు కావడంతో ఒకరికి పదేళ్ల జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమానాతో పాటు మరో ముగ్గురికి ఐదేళ్ల జైలు శిక్ష, అయిదు వేల రూపాయల జరిమానా విధిస్తూ ఆదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార వివేక్ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. తిర్యాణి పోలీసు స్టేషన్ పరిధిలో ఒక మహిళకు పని ఇప్పిస్తామని గౌరుబాయి, వెంకటి, హరిదాస్(కానిస్టేబుల్) నమ్మించారు. ఈ మేరకు మధ్యప్రదేశ్‌లోని లాల్‌గిరి గోస్వామి అనే వ్యక్తి వద్దకు తీసుకెళ్లి బాధితురాలిని రూ.1.30 లక్షలకు విక్రయించారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు తిర్యాణి పోలీసు స్టేషన్‌లో ఎస్సై అశోక్ కేసు నమోదు చేశారు. లాలాగిరి గోస్వామి బాధితురాలిపై పలు మార్లు అత్యాచారం చేసి తన వ్యవసాయ పొలంలో పనులు చేయించుకున్నారు. కాగా బాధితురాలు ఇంటుల్లో ఎవరు లేని సమయంలో జూలై 25న పారిపోయి స్వగ్రామానికి చేరుకున్నది. ఈ కేసు విచారణలో భాగంగా డీఎస్పీ సత్యనారాయణ చార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్సై ఈశ్వర్ సింగ్ సాక్షులను హజరు పరిచారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమణారెడ్డి సాక్షులను విచారించి నేరం రుజువైంది. విచారణలో నేరం రుజువు కావడతో ఎస్టీ అండ్ ఎస్టీ ప్రత్యేక కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్ ముగ్గురు నిందితులకు ఐదేళ్ల జైలు శిక్ష, మరో నిందితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష విధించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ నితికా పంత్ అభినందించారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

కాగజ్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ చింతగూడలో కంకర లారీ అన్‌లోడ్ చేస్తున్న మంగళవారం ఉదయం పైన ఉన్న విద్యుత్ వైర్లతో విద్యుదాఘానికి గురై డ్రైవర్ కొట్రంగి రాములు(43) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్టు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. చింతగూడలో కంకర లారీ అన్‌లోడ్ చేస్తుండగా హైడ్రాలిక్ పైకి ఎత్తుతున్న క్రమంలో పైన ఉన్న విద్యుత్ వైర్లకు తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్టు చెప్పారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

నియామకం

శ్రీరాంపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం శ్రీరాంపూర్ ఏరియా కన్వీనర్‌గా నెలబోయిన కుమార్ ఎన్నికయ్యారు. గోదావరిఖనిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గా ప్రసాద్, అధ్యక్షుడు బొంకూరు మోహన్ ప్రకటన చేశారు. ఈ మేరకు మంగళవారం నియామకపత్రం అందించారు. తనకు బాధ్యత అప్పగించిన నాయకులకు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ శాఖ ఎస్ఈగా రాజన్న



కలెక్టర్ కుమార్ దీపక్‌కు మొక్కను అందజేస్తున్న ఎస్‌ఈ

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : టీజీఎస్‌పీడీసీఎల్ జిల్లా ఎస్ఈగా బి. రాజన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

ఎస్ఈకి సన్మానం

మంచిర్యాల క్రైం: మంచిర్యాల జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన రాజన్నను పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు ఆయనను సన్మానించారు. జాడె ఉత్తం స్థానంలో రాజన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను సన్మానించారు. అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి అన్నం రమేష్, నాయకులు శ్రీనివాస్, భాస్కర్, కొట్టె మల్లేష్‌లతో పాటు ఏడీఈ వేణు గోపాల్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కాసిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలువురు లబ్ధిదారులకు మంగళవారం కాసిపేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజమౌళి, జనార్ధన్ రెడ్డి, స్వామి, ప్రవీణ్, చిలుకయ్య, పొలు, చారి, రాజేష్, బాపు పాల్గొన్నారు.

సమస్య ఏదైనా.. కాల్ నౌ..



- అత్యవసర సేవలకు టోల్‌ఫ్రీ నంబర్లు..
- సమస్యలకు సత్వర పరిష్కారం..
- సేవలు భేష్ అంటున్న వినియోగదారులు..

కాసిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆపదలో ఉన్నప్పుడు అత్యవసర సేవలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టోల్‌ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చాయి. సమస్యఏదైనా సత్వరమే పరిష్కరించే కొన్ని టోల్‌ఫ్రీ నెంబర్ల గురించి విశ్లేషించుకుందాం.

జాతీయ రహదారిపై వాహనం ఆగిపోతే..

దేశంలో జాతీయ రహదారుల విస్తరణ శర వేగంగా పెరిగిందిపోతుంది. ఈ నేపథ్యంలో జాతీయ రహదారుల పక్కన 1033 అనే టోల్‌ఫ్రీ నెంబర్‌తో టెలిఫోన్ బాక్స్ ఏర్పాటు చేసి ఉంటుంది. జాతీయ రహదారిపై మనం ప్రయాణించేటప్పుడు వాహనానికి ఏదైనా సమస్య వస్తే దానికి భయపడాల్సిన అవసరం లేదు. వెంటనే 1033 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేస్తే 20, 25 నిమిషాలలోపు పెట్రోలింగ్ రెస్క్యూ బృందాలు అక్కడకు చేరుకుని కావాల్సిన సేవలు అందిస్తారు. రోడ్డు ప్రమాదం జరిగితే అంబులెన్స్‌ను పంపి గాయాలైన వారిని సమీప ఆసుపత్రికి తరలించడం, వాహనం దెబ్బతింటే క్రేన్‌స హాయంతో వాహనాన్ని పక్కకు తొలగించడం, రోడ్డుపై మనవాహనంలో ఇంధనం అయిపోతే 5 లీటర్ల వరకు పెట్రోలు లేదా డీజీల్ తక్షణమే తీసుకువచ్చి అందజే స్తారు. అనంతరం ఇంధన చార్జీలు మనం చెల్లిస్తే సరి పోతుంది. ఒక వేళ వాహనం పంక్చర్ అయితే దాన్ని మార్చడానికి సహాయం చేస్తారు.

ఈ సేవలన్నీ దేశంలోని అన్ని జాతీయ రహ దారులపై ఉచితంగా అందిస్తారు. వాహనాల బృందాలు, అంబులెన్స్ అన్ని సమీప టోల్ గేట్ వద్ద అందుబాటులో ఉంటాయి. మనం ఈ నెంబర్‌కు ఫోన్ చేసిన వెంటనే లోకేషన్ తెలిసిపోతుంది. దీంతో బృందాలు అక్కడకు చేరుకుంటాయి. సమస్య పరిష్కారం అయిన తర్వాత కాల్ సెంటర్ నుంచి మళ్లీ ఫోన్ చేసి యోగక్షేమాలు అడిగి సమస్య పరిష్కారం అయ్యిందా లేదా వారు అందించిన సేవల గురించి అడిగి తెలుసుకుంటారు.

పోలీసు సేవలు పొందేందుకు..

ప్రాంతం ఏదైనా సమస్య వచ్చినా, వివాదాలు, గొడవలు తలెత్తినప్పుడు అందరు గుర్తు చేసుకుని ఫోన్ చే సేది 100కు డయల్ చేయడమే. ఇది పోలీసు సేవలను అందించేందుకు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్. అత్యవసర వేళల్లో అందుబాటులో ఉండి సేవలతో పాటు రక్షణ కల్పించేది పోలీసు శాఖనే. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రమాదాల నివారణ కోసం పోలీసు టీం బ్లూకోర్ట్ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తారు.

ప్రాణాపాయ స్థితిలో ఉంటే..

అత్యవసర వైద్య సేవలకు 108 నెంబర్ ఎంతో ఉపయోగపడుతుంది. ఆపద సమయాల్లో అందరికీ అందుబాటులో ఉండి ప్రాణాలను కాపాడే ఆధునిక సంజీవినిలా పనిచేస్తుంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 108ను ప్రారంభించారు. ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని సకాలంలో వెళ్లి సమీప ఆసుపత్రుల్లో చేర్పి ప్రాణాలను కాపాడుతున్నారు. ఇలాగే 102 అంబులెన్స్ సేవలు, 103 ట్రాఫిక్ పోలీసు, 104 మొబైల్ వైద్య సేవలు, 1072 రైలు ప్రమాదం జరిగినప్పుడు సమాచారం అందిస్తే మెరుగైన సేవలందిస్తారు. 1073 రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సహాయం కోసం పనిచే స్తుంది. మహిళలు వేధింపులకు గురైనప్పుడు 181కు ఫోన్ చేస్తే ఆశ్రయంతో పాటు అన్ని విధాలుగా ఆదుకుంటారు.

1098 చిన్న పిల్లలపై అఘాయిత్యాల నివారణ, మహిళల రక్షణ కోసం పనిచేస్తుంది. రైలు ప్రయాణంలో దొంగతనం జరిగినా, వేధింపులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినప్పుడు 1322 నెంబర్‌కు ఫోన్ చేస్తే సిబ్బంది త్వరగా స్పందిస్తారు. 1551 రైతు సేవా కేంద్రం, 1910 రక్త నిల్వల సమాచారం కోసం, 1947 అన్ని విభాగాల్లో తప్పనిసరిగా ఉపయోగించే ఆధార్ కార్డుపై సమస్యలు వస్తే ఈ నెంబర్‌కు ఫోన్ చేయాలి. యుఐడీఏఐ (యునిక్ ఇన్‌ఫర్‌మేషన్ అధారిటీ ఆఫ్ ఇండియా)కు సమాచారం వెళ్తుంది. 112 టోల్‌ఫ్రీ నెంబర్లు అన్ని సక్రమంగా పనిచేస్తున్నాయో లేదా తెలుసుకోవాలన్నా, టెలికాం ద్వారా సమాచారం తెలు సుకోవాలంటే 112 నెంబర్‌కు కాల్ చేయాలి. డీవోటీ (డిపార్టుమెంట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్) జిల్లా కేంద్రంలో ఉండి అందరి కోసం అన్ని వేళలా పనిచేస్తుంది.

327 మంది గర్భిణులకు పురుడు పోశాను

దుర్గం ఆత్మారాం, ఈఎంటీ, 108 , కాసిపేట



అత్యవసర వైద్య సేవలతో పాటు గర్భిణులు ప్రసవ వేదనతో ఉన్నప్పుడు 108 సకాలంలో స్పందిస్తుంది. ఇప్పటి వరకు 328 మహిళలకు పురుడు పోశాను. వైద్య సేవలు అందని మారుమూల గిరిజన ప్రాంతాల్లో 108 వాహనంతో వెళ్లి అత్యవసర వైద్య సేవలు అందించాము. బెల్లంపల్లిలో ప్రమాద వశాత్తు రైలు నుంచి పడిపోయిన వ్యక్తిని సకాలంలో స్పందించి ఆసుపత్రికి చేర్పి ప్రాణాలను కాపాడాం. అలాగే కాసిపేట గని కా ర్మికుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అతనికి సీపీఆర్ ద్వారా ఊపిరి ఇచ్చి బతికించాం.

సమస్య ఏదైనా సత్వర పరిష్కారం

రవికుమార్, ఏసీపీ, బెల్లంపల్లి



ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ ముందుండి పనిచేస్తుంది. సమస్య ఏదైనా ప్రజలు డయల్ 100కు ఫోన్ చేస్తే సత్వరమే పరిష్కారం లభిస్తుంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా చేసే ఈ కార్యక్రమాలనైనా పోలీసు శాఖ ద్వారా ప్రోత్సహిస్తాం. అత్యవసర, ఆపద సమయాల్లో డయల్ 100కు సమాచారం ఇస్తే అందుబాటులో ఉండి మెరుగైన సేవలందిస్తాం.

మోగిన నగారా...

(5వ పేజీ తరువాయి)

విడుతల్లో మొత్తం 306 గ్రామ పంచాయతీలు, 2,680 వార్డు సభ్యులకు నిర్వహించను న్నారు. మొదటి విడుతలో మంచిర్యాల నియోజక వర్గంలోని దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండ లాల్లోని 90 గ్రామ పంచాయతీలు, 816 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించనుండగా, రెండో విడుతలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూరు, వేమనపల్లి మండలాల్లోని 114 గ్రామ పంచాయతీలు, 996 వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహిస్తారు. మూడో విడుతలో చెన్నూరు నియోజక వర్గంలోని భీమారం, చెన్నూరు, జైపూరు, కోటపల్లి, మందమర్రి మండలాల్లోని 102 గ్రామ పంచాయతీలు, 868 వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నారు.

ప్రోటోకాల్‌ను విస్మరిస్తే ఊరుకోం

చెన్నూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు ఉన్న ఆదరణను చూసి ఓర్వలేకనే మంత్రులు, ఎమ్మెల్యేలకు భయపడి అధికారులు ప్రోటోకాల్‌ను విస్మరిస్తే ఊరుకోమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాంలో జరిగిన అధికారిక కార్యక్రమంలో అధికారులు కనీస ప్రోటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీల్లో ఎంపీ ఫొటోను పెట్టకుండా అవమానించారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ, నాయకులు కృష్ణ, సుశీల్‌కుమార్, హిమవంతరెడ్డి, రాజేష్, శ్రీనివాస్, నాగరాజు, మహేష్ పాల్గొన్నారు.

విజ్ఞానానికి గ్రంథాలయాలే మూల స్తంభాలు



శిక్షణలో మాట్లాడుతున్న పాఠశాల హెచ్ఎం రోజా వరకుమారి

దండేపల్లి నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు విజ్ఞానానికి గ్రంథాలయాలే మూల స్తంభామని, గ్రంథాలయాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు రోజా వరకుమారి అన్నారు. దండేపల్లి మండలం తాళ్లపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మంగళవారం జన్నారం, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల చెందిన తెలుగు ఉపాధ్యాయులకు గ్రంథాలయాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనంతో మెదడు చురుకుదనం పెరగడంతో పాటు విషయ పరిజ్ఞానం ఇన్నోవేషన్, సృజనాత్మకత లక్ష్యసాధన ప్రత్యేక గుర్తింపు లాంటి ప్రయోజనాలు కలుగుతాయన్నారు.

అనంతరం గ్రంథాలయాల నిర్వహణ, స్నేహపూర్వక వాతావరణంపై రిసోర్స్ పర్సన్లు రమేష్, గ్రంథాలయాల నిర్వహణలో ఉపాధ్యాయుల పాత్రపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాళ్లపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, ఉపాధ్యాయులు పొలు, జనార్ధన్, సత్యనారాయణ, లక్ష్మయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి గోల్డ్‌కప్ క్రికెట్ పోటీలు

మందమర్రిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి గోల్డ్‌కప్ క్రికెట్ పోటీలు త్వరలో జరగనున్నాయని వీటికి సంబంధించి ఈ నెల 30న జిల్లా జట్టు ఎంపిక చేపడుతున్నామని క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, సెక్రటరీ అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ జిల్లా క్రికెట్ జట్టును ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 23 ఏళ్ల పై బడిన నలుగురు క్రీడాకారులు, మిగితా 12 మందిని 16 నుంచి 26 ఏళ్ల లోపు వారిని ఎంపిక చేయనున్నట్లు తెలిపా రు. నిష్పక్షపాతంగా జట్టును ఎంపిక చేస్తామన్నారు. నైపుణ్యం గల జిల్లాలోని క్రీడాకారులు పాల్గొనాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రికెట్ క్రీడను అభివృద్ధి చేయడం కోసం తాము ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు జాడి శేఖర్, అల్లం శేఖర్ పాల్గొన్నారు.

'నూతన లేబర్ కోడ్‌చట్టాన్ని రద్దు చేయాలి'

కాసిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం కాసిపేట గనిపై కార్మిక సంఘాల జేఏసీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన నాలుగు కొత్త చట్టాలు కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. వెంటనే ఈ చట్టాలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మీనారాయణ, ఐఎన్‌టీయూసీ మందమర్రిఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బన్న లక్ష్మణ్ దాస్, రాజేందర్, టీబీజీకే ఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

బెల్లంపల్లి, నవంబరు25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బజార్ ఏరియా జడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని క్రెడిట్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్ ఎండీ, సీఈవో గణేష్ నారాయణ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంస్థ ఆధ్వర్యంలో రెండు వాటర్ కూలర్లు, వాటర్‌ప్యూరిఫైడ్‌తో పాటు ఇతర సామగ్రి అందజేసి మాట్లాడారు విద్యార్థుల సౌకర్యం కోసం సురక్షితమైన తాగునీటి కోసం వాటర్ ప్యూరిఫైడ్‌ను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఇతర వసతులు కల్పిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగ అధికారి మహేశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రఘుబాబు, వెంకటేశ్వర్‌రావు, శివకుమార్‌లు పాల్గొన్నారు.

'అధికారులు తీరు మార్చుకోవాలి'

మందమర్రిటౌన్, నవంబరు25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అధికా రికంగా నిర్వహించే కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ క్రిష్ణ పేరు చేర్చకుండా కార్యక్రమాలకు పిలువకుండా పెద్దపల్లి జిల్లా అధికారులు ప్రొటోకాల్ విస్మరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు సొత్కు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ పేర్కొన్నారు. మంగళవారం మందమర్రి లోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల ఇందిరమ్మ చీరెల పంపిణీలో సైతం ఎంపీ ఆహ్వానించకుండా పేరు పెట్టకపోవడం దారుణమన్నారు. అక్కడి అధికారుల తీరుకు నిరసనగా తాము ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, పవన్, ఇసాక్, రాజు కుమార్, రాయబారపు కిరణ్, జావీద్‌ఖాన్, శశిధర్ యపాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కాసిపేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్కేపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ సునీల్ కుమార్ దేశ్‌పాండే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు ఏర్పాటు చేసిందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాల న్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, మండల వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

చెన్నూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సోమనపల్లి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం మంగళవారం ఎంసీ అశోక్‌కుమార్ స్థల పరిశీలన చేపట్టారు. ఇటీవల చెన్నూరులో జరిగిన సమావేశంలో సోమనపల్లిలో సబ్ స్టేషన్ నిర్మించాలని మంత్రి వివేక్‌ను కోరగా ఆయన స్పందించారు. ఈ సందర్భంగా స్థల పరిశీలన చేశారు. కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల కొర్రీలు..

- క్వింటాలుకు ఎనిమిది కిలోల కటింగ్..
- రైతులను దగా చేస్తున్న నిర్వాహకులు

హాజీపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తేమ, తాలు, తప్ప పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. తూకాల్లో మోసానికి పాల్పడుతూ అదనంగా ఒకటి, రెండు కిలోల పైనే కాంటాలు పెడుతూ దోచుకుంటున్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నర్సింగాపూర్‌లో కొనుగోలు కేంద్రంలో పలువురు రైతులు వడ్లు అమ్మగా, సెంటర్‌లో 11 శాతం తేమ వచ్చింది. ఆ వడ్లను మందమర్రి మండలంలోని అందుగుల పేట్ మిల్లుకు తరలించారు. అక్కడ మిల్లరు తేమను పరిశీలించి వడ్లు నాసిరకంగా ఉన్నాయని లారీ లోడ్‌లో 10 బస్తాలు కటింగ్ పెట్టాడు. తూకం వేసేటప్పుడే 40 కిలోల బస్తాలు అదనంగా 2లోల పావు జోకారు. మిల్లుకు పోయాక 9 బస్తాలు కోత వేయడంతో క్వింటాలుకు 8 కిలోల దోపిడీ జరిగిందని రైతులు వాపోతు న్నారు. అక్కడ మిల్లరు తేమను పరిశీలించి 22 శాతం చూపిస్తోందని ఆ మేరకు కోత విధిస్తానంటూ మొండికేశాడు. ఇదే మిటంటూ వడ్లు నలుపుగా లేవని, తేమ శాతం ఎందుకు ఆలా వస్తుందని రైతులు వాపోయి నా మిల్లరు ఒప్పుకోలేదు. ఇలాంటి ఇబ్బందులు ఒక్క నర్సింగాపూర్‌లోని రైతులే కాదు. హాజీపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లోని చాలా చోట్ల ఎదురవుతున్నాయి. వ్యవసాయ విస్తరణాధికారి నిర్ధారణ చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోకుండా రైసు మిల్లర్ల నిర్వాహకులు కొర్రీలు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రం నుంచి మిల్లుకు వచ్చిన ధాన్యంలో ఎలాంటి కోతలు పెట్టవద్దని, మిల్లర్లుకు అధికారులు చెప్పినా మిల్లర్లు రైతులను దగా చేయడం మాత్రం ఆపడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద కాంటా అయిన తరువాత మిల్లుల్లో లారీకి 9 బస్తాల చొప్పున కోత విధిస్తుండంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీ డ్రైవర్లు తమకు ఎక్కువ వెయి టింగ్ చార్జీలు ఇవ్వాలని ఇబ్బందులు చేస్తున్నారని రైతులు వాపోయారు. వాస్తవానికి అనేకచోట్ల, మిల్లర్లు, ఐకేపీ ధాన్యం కొనుగోలుదా రులు కలిసి రైతులను దోపిడీకి గురిచేస్తున్నట్లు స్పష్టమవుతుంది. ఐకేపీ అధికారులను ప్రశ్నిస్తే తమ ప్రమేయం ఏమీ లేదని, మిల్లర్లు దిగుమతి చేసుకోకపో వడంతోనే అదనంగా ఒకటీ రెండు కిలోలపై చొప్పున కాంటా పెడుతు న్న ట్లు చెప్పారు. ఇలాంటి సందర్భంలో సివిల్ సప్లయ్ అధికారులు మిల్లర్ల వద్ద నిఘా పెట్టి కోత విధించకుండా చూడాల్సి ఉంది. కానీ, క్షేత్ర స్థాయి లో అది అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. కష్టపడి పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తే మిల్లర్లు కొర్రీలు పెడుతూ ఇబ్బందులు పెడుతూ తాలు పేరుతో తూకాల్లో కోత విధిస్తున్నారు. ఇలా రైతులను ఇబ్బంది చేస్తున్న వారిపై ప్రభుత్వం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



వరి ధాన్యం బస్తాలలో నింపుతున్న కూలీలు



ఈ ఫొటోలో కనిపిస్తున్న రైతు పేరు కొట్టే సతీష్. నర్సింగాపూర్ గ్రామం. రెండెకరాల్లో దొడ్డు రకం ధాన్యం సాగుచేశాడు. 20 రోజుల క్రితం పొలం కోత కోసి కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసి 18 రోజులు ఆరబెటాడు. ఆదివారం వడ్లు కంట వేసారు. 40 కిలోల బస్తాలు 42 కిలోల పావు తూకం వేసారు. అంటే క్వింటాలుకు 6 కిలోల ధాన్యం ఎక్కువ జోకారు. 117 బస్తాలు తూకం అయ్యాయి. లారీలో మరో ఇద్దరు రైతులతో కలిపి 385 బస్తాలు మిల్లుకు తరలించారు. మిల్లుకు పోతే ధాన్యం నాణ్యత పేరుతో 6 బస్తాలు కటింగ్ వేసారు. ధాన్యం కొనుగోలు విధానంలో అధికార యంత్రంగా పూర్తిగా విఫలమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సంక్షిప్త సమాచారం

బీసీ సంఘాల ధర్నా

కోటపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల్లో బీసీలపై ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో బీసీ సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి రోడ్డుపైధర్నా చేపట్టారు. నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీలను మరోసారి మోసం చేసి మొండి చేయి చూపారన్నారు. అనంతరం ధర్నా నిర్వహించిన నాయకులు ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

నెన్నెల, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సర్పంచుల రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందని, పునః పరిశీలించి వారికి తగిన రిజర్వేషన్లు కల్పించాలని నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ రామ్మూర్తి డిమాండ్ చేశారు. మండలంలోని 19 జీపీల్లో ఏ ఒక్కటి బీసీలకు దక్కక పోవడం ఎలాంటి సామాజిక న్యాయమని ప్రశ్నించారు. రిజర్వేషన్లను రద్దు చేసి బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు.

42శాతం రిజర్వేషన్ల కోసం ఉద్యమిస్తాం

జన్నారం, నవంబరు25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ 78ఏళ్లుగా ప్రజలను మోసం చేస్తూనే ఉందని బీసీ కులాల ఉద్యమపోరాట సంఘం కరీంనగర్‌జోన్ కన్వీనర్ కాశెట్టి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి సభలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులుదులుపు కోవడం సరికాదన్నారు. ఉద్యమపోరాట సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ చంద్రయ్య పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కోటపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : వసతి గృహంలోని విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని ఎంఈవో సీహెచ్ మొగిలి అన్నారు. మంగళవారం మోడల్ స్కూల్ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట ప్రిన్సి పల్ రాజశేఖర్, వసతి గృహం కేర్‌టేకర్ స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

మందమర్రిరూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి హర్షవర్ధన్ బాస్కెట్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యాడని ప్రిన్సి పల్ సారా తస్నీం తెలిపారు. ఇటీవల రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ పోటీల్లో ప్రతిభ కనబర్చాడన్నారు. ఈ నెల 26 నుంచి 27 వరకు కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటాడన్నారు. మంగళవారం పాశాలలో విద్యార్థిని ప్రిన్సిపల్, పీడీ చిన్నక్క అభినందించారు.

క్రీడా పోటీలు ప్రారంభం

మందమర్రిరూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆదర్శ పాఠశాలలో పీఎంశ్రీ పాఠశాల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం ప్రిన్సిపల్ సారాతస్నీం ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో , వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్రీడా కారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ పోటీల్లో గెలిచిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ చిన్నక్క, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

కోటపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలను విజయవంతం చేయాలని ఎంఈవో సీహెచ్ మొగిలి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఎంశ్రీ మోడల్ స్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే పాఠశాల స్థాయి పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 27,28 తేదీల్లో జిల్లాస్థాయిలో పోటీలు ఉంటా ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. పీఈటీ రాజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు , క్రీడాకారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

జైపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పథకాన్ని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్, ఎంపీడీవోలతో కలిసి వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు మాలతి పాల్గొన్నారు.

ఖోఖో పోటీల్లో ప్రథమ బహుమతి

మందమర్రిరూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పొన్నారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి దుర్గ ప్రసాద్ స్టేట్ ఖోఖో పోటీల్లో ప్రథమ బహుమతి సాధించాడు. పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు రాపిల్‌రెడ్డి, దత్తుమూర్తి, స్కూల్ చైర్మన్ గోగు సుమలతలు విద్యార్థిని అభినందించారు.

సూర్యనారాయణ సేవలు ఆదర్శనీయం

మందమర్రిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సింగరేణిలో ఓసీపీ జీఎం ఈఅండ్ఎం సూర్యనారయణ సేవలు ఆదర్శనీయమని మందమర్రి జీఎం రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో సూర్యనారాయణకు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు లలిత్ ప్రసాద్, బాలాజీ భగవతి, అశోక్, శ్యాం సుందర్, పాల్గొన్నారు.

సమస్యలను పరష్కరించాలని ధర్నా

మంచిర్యాల క్రైం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల కార్పొరేషన్ కాంట్రాక్టు కార్మికుల జీతాలు చెల్లించాలని వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేషన్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. నాయకులు దేవి సత్యం, గోపాల్, సుమన్, శంకరయ్య, దుర్గం పోసక్క ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మంచిర్యాల క్రైం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా ఫెన్సింగ్ అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన ఫెన్సింగ్ అండర్ 14, 17 పోటీలలో గెలుపొందిన అభ్యర్థులకు ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు నివాసం వద్ద మంగళవారం ప్రశంస పత్రం అందజే శారు. అసోసియేషన్ సెక్రెటరీ మహేష్, అనిల్, ఈదునూరి వెంకటేష్, పీఈటీలు కొత్త దేవేందర్, వంగ సురేష్, తదితరులు ఉన్నారు.


సైకిల్‌పై శబరిమలకు

మందమర్రిటౌన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని హరిహర అయ్యప్ప స్వామి ఆలయం నుంచి మంగళవారం అయ్యప్ప భక్తుడు పట్టణానికి చెందిన మర్రి శివ సైకిల్‌పై శబరిమలకు బయలుదేరాడు. ముందుగా అయ్యప్ప ఆలయంలో మాలధారణ స్వీకరించిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మర్రి శివ ఇప్పటి వరకు ఆరు సార్లు మహా పాదయాత్రగా వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నాడని తెలిపారు. ఈ సారి సైకిల్‌పై శబరిమలకు వెళ్తున్నాడని తెలిపారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి..

నస్పూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) :దళితుడనే అక్కసుతోనే పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణను ప్రోటో కాల్ పాటించకుండా అవమానిస్తున్నరని, అధికారులపై చర్యలను చేపట్టాలని అంబేద్కర్ సంక్షేమ సంఘం మాజీ వర్కింగ్ ప్రసి డెంట్, మాజీ కౌన్సిలర్ హరికృష్ణ డిమాండ్ చేశారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడారు. ఇటీవల పెద్దపల్లిలో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమం ఆహ్వాన పత్రికలో ఎంపీ పేరు పెట్టలేదన్నారు. ఇదే రోజున ఇఎస్ఐ హస్పిటల్ సందర్శనకు వెళ్లిన ఎంపీ వంశీకృష్ణకు అధికారులు ఏర్పాట్లు చేయలేదన్నారు. ఈ చర్యల పట్ల తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఈ విషయంపై ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు పిర్యాదు చేస్తామన్నారు. అగ్ర కులాలకు చెందిన అధికారులు, నాయకుల తీరు మారకపోతే జిల్లాలోని కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తోకల సురేష్, నల్ల రవి, తాజ్ బాబా, తిరుపతి, బాషా, ఖాన్ లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
బుధవారం 26 నవంబరు 2025

కార్మికులకు ప్రయోజనం కోసమే లేబర్ కోడ్‌లు

రెబ్బెన, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కార్మికుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం లేబర కోడ్‌లను తీసుకు వచ్చిందని డీడీఎంఎస్ ప్రేంకుమార్ అన్నారు. మంగళవారం ఆయన బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓపెన్ కాస్టు గనిని సందర్శించారు. రక్షణ చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి, పీఓ నరేందర్, ఎస్‌ఓటు జీఎం రాజమల్లు, ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



స్థానిక పోరుకు
మోగిన నగారా



మూడు విడతల్లో ఎన్నికలు

- డిసెంబరు 11, 14, 17 తేదీల్లో నిర్వహించేలా చర్యలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు
- జిల్లాలో 3,53,895 మంది ఓటర్లు



పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

విడత	మండలం	పంచాయతీలు	వివరాలు	తేదీ
మొదటి విడత డిసెంబరు 11	వాంకిడి	- 28 పంచాయతీలు	నోటిఫికేషన్	నవంబరు 27
	కెరమెరి	- 31 పంచాయతీలు	నామినేషన్లు	నవంబరు 27 నుంచి 29
	జైనూర్	- 26 పంచాయతీలు	నామినేషన్ల పరిశీలన	నవంబరు 30
	సిర్పూర్(యు)	- 15 పంచాయతీలు	ఉపసంహరణ గడువు	డిసెంబరు 3
	లింగాపూర్	- 14 పంచాయతీలు	పోలింగ్	డిసెంబరు 11
	మొత్తం114 పంచాయతీలు, 944 వార్డులు		(సమయం ఉదయం 7 నుంచి మధ్నాహ్నం 1 వరకు)	
రెండో విడత డిసెంబరు 14	బెజ్జూరు	- 22 పంచాయతీలు	నోటిఫికేషన్	నవంబరు 30
	దహెగాం	- 24 పంచాయతీలు	నామినేషన్లు	నవంబరు 30 నుంచి డిసెంబరు 2
	చింతలమానేపల్లి	- 19 పంచాయతీలు	నామినేషన్ల పరిశీలన	డిసెంబరు 3
	కౌటాల	- 20 పంచాయతీలు	ఉపసంహరణ గడువు	డిసెంబరు 6
	పెంచికలపేట	- 12 పంచాయతీలు	పోలింగ్	డిసెంబరు 14
	సిర్పూర్(టి)	- 16 పంచాయతీలు	(సమయం ఉదయం 7 నుంచి మధ్నాహ్నం 1 వరకు)	
	మొత్తం 113 పంచాయతీలు, 992 వార్డులు			
మూడో విడత డిసెంబరు 17	ఆసిఫాబాద్	- 27 పంచాయతీలు	నోటిఫికేషన్	డిసెంబరు 3
	రెబ్బెన	- 24 పంచాయతీలు	నామినేషన్లు	డిసెంబరు 3 నుంచి 5
	తిర్యాణి	- 29 పంచాయతీలు	నామినేషన్ల పరిశీలన	డిసెంబరు 6
	కాగజ్‌నగర్	- 28 పంచాయతీలు	ఉపసంహరణ గడువు	డిసెంబరు 9
			పోలింగ్	డిసెంబరు 17
	మొత్తం 108 పంచాయతీలు, 938 వార్డులు		(సమయం ఉదయం 7 నుంచి మధ్నాహ్నం 1 వరకు)	

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యో తి): గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంగళవారం రాత్రి ప్రకటిం చింది ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాణి కుముదిణి ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. జిల్లాలో మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి విడత డిసెంబరు 11న, రెండో విడత డిసెంబరు 14న, మూడో విడత డిసెంబరు 17న పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ ఉంటుందని, అదే రోజు సాయంత్రం ఫలితాలను వెల్లడించన్నుట్లు తెలిపారు. మంగళవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు తెలిపారు.

పకడ్బందీ చర్యలు..

ఎన్నికలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి దశలో జరిగే మండలాలు: వాంకిడి, కెరమెరి, జైనూరు, సిర్పూర్(యూ), లింగాపూర్ మండ లాల్లోని 114 గ్రామపంచాయతీలు, 944 వార్డు స్థానా లకు ఎన్నికలు జరుగనున్నాయి.రెండో దశలో జరిగే మండలాలు: బెజ్జూరు, దహెగాం, చింతలమానేపల్లి, కౌటాల, పెంచికల్‌పేట, సిర్పూర్ (టి) మండలాల్లోని 113 గ్రామపంచాయతీలు, 992 వార్డు స్థానాలకు ఎన్నిక లు జరుగనున్నాయి. మూడో దశలో జరిగే మండలాలు: ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్ మండలాల్లోని 108 గ్రామ పంచాయతీలు, 938 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

తగ్గిన బీసీ స్థానాలు..

గతంలో కంటే బీసీ స్థానాలు తగ్గాయి. గత ఎన్నికల్లో బీసీలకు 33 స్థానాలు కేటాయిస్తే ఈసారి ఆ సంఖ్య 20కి తగ్గింది. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సామాజిక వర్గం ఆందోళనలు చేస్తుంటే ఈసారి వారి స్థానాలు మరిన్ని తగ్గడంతో ఎలా స్పందిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. కాగా పోటీ కి ఇద్దరు పిల్లల నిబంధనను ప్రభుత్వం తొలగించడంతో పోటీదారుల సంఖ్య పెరుగుతోంది. గతంలో తాము పోటీ చేసేందుకు అవకాశం లేని కారణంగా అనుచరులు, స్నేహితులకు మద్దతు తెలిపిన వీరు ప్రస్తుతం తామే బరిలో ఉంటామని చెబుతున్నారు. దీంతో గెలుపోటముల సమీకర ణాలు సైతం మారుతున్నాయని చెబుతున్నారు.

అభ్యర్థుల ఎంపికపై..

అభ్యర్థుల ఎంపికపై అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్షాలు బీఆర్‌ఎస్, బీజేపీలతో పాటు వివిధ పార్టీల అధిష్ఠానాలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా, జరుగుతున్న తొలి స్థానిక సంస్థల ఎన్నికలపై ద్వితీయ శ్రేణి నాయకులు భారీ ఆశలు పెట్టుకున్నారు. బరిలో నిలిచే ఆయా పార్టీలకు చెందిన ఆశావాహులు అధిష్ఠానం, ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ తదితర పార్టీలు అభ్యర్థులను ఎవరిని ఎంపిక చేయాలనే అంశంపై మండల పార్టీ ప్రతినిధులు, గ్రామాల నేతలతో తెరవెనుక సమాలోచనలు చేస్తున్నారు.

జిల్లాలో 2,874 వార్డులు..

జిల్లాలో 335 గ్రామపంచాయతీ పరిధిలో 2,874 వార్డులు ఉన్నాయి. జిల్లాలోని 15 మండలాల్లో మొత్తం 3,53,895 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,76,606 మంది పురుషులు, 1,77,269 మంది మహిళలు, 20 మంది ఇతరులు ఉన్నారు. జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే పంచాయతీలు, వార్డుల వారిగా ఓటరు జాబితాను ప్రకటించింది. ప్రభుత్వం తాజాగా ఎన్నికల రిజర్వేషన్లపై జీవో విడుదల చేయడంతో సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల ఖరారుపై అధికారులు కసరత్తు పూర్తి చేశారు. గతంలో బీసీలకు 42 శాతం ప్రతిపాది కంగా రిజర్వేషన్లు ఖరారు చేయగా జిల్లాలోని 335 గ్రామపంచాయతీలలో 198 ఎస్టీలకు, 32 ఎస్సీలకు, 67 బీసీలకు, 38 జనరల్ స్థానాలకు రిజర్వేషన్లను కేటాయించారు. అలాగే 2,874 వార్డు స్థానాలకు గా ను 1,292 ఎస్టీలకు, 226 ఎస్సీలకు, 534 బీసీలకు, 822 జనరల్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారయ్యాయి.

రిజర్వేషన్ల ఆధారంగా..

అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, వామ పక్షాల అభ్యర్థుల ఎంపిక కసరత్తు మొదలు పెట్టారు. ఇటీవల ఖరారైన రిజర్వేషన్ల ఆధారంగా ఏ స్థానంలో ఎవరిని నిలబెడితే గెలిచే అవకాశం ఉంటుందన్న పార్టీ ప్రతినిధులు పరిశీలించే పనిలో పడ్డారు. డబ్బులు, పలుకుబడి, కులం, గుణగణాలు, రిజర్వేషన్లు కలసి వచ్చే వారికి పెద్దపీట వేయాలని భావిస్తున్నారు. గెలుపు కోసం ప్రధా నమైన కొన్ని అంశాలపై అంతర్గతంగా అభ్యర్థుల ఎంపిక కోసం దృష్టి సారిస్తున్నారు. ఆశావాహులు ఒకవైపు టికెట్ వేట కొనసాగిస్తూనే మరో వైపు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పలకరింపులు మొదలుపెట్టారు. అయితే ముందు నుంచి పోటి చేసామని ఓటర్ల మధ్యనే ఉన్న పలువురికి రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో నిరాశలోకి వెళ్లారు. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన వారు మాత్రం ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. అయితే అధికార పార్టీ నుంచి పోటీ చేస్తేనే ఎమ్మెల్యే మద్దతు ఉంటుందని, ఆర్థికంగా సహకారం ఉంటుందని భావిస్తున్నారు.

సంక్షిప్తం..

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రిన్సిపాల్ రామదాసు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

వాంకిడి (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ద విహారలో సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని పాత అటవీ శాఖ చెక్ పోస్టు ఎదురుగా గల కాలనీలో పిటీడీపీ భూములలో నిర్మించారంటూ రెండు ఇళ్లను సంబంధించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు డోజర్‌తో ప్రహారిలను కూల్చివేసి అనుమతులు లేవంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మోడి ఆశ్రమోన్నత పాఠశాలను జీసీడీవో శకుంతల తనిఖీ చేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



సిర్పూర్(టి)లో చీరలు పంపిణీ చేస్తున్న అధికారులు

కాగజ్‌నగర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం వంజీరి రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి చీరెలను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పంపిణీ చేశారు.. ముహిళలు ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయడం గర్వంగా ఉందన్నారు. సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్టు చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ దత్తారావు, ఏడీఏ మనోహర్, తహసిల్దార్ మధూకర్, వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడిమెత విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ ముకీద్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొడప మోతుబాయి తదితరులు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందరమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పెందుర్‌ప్రకాష్, మేస్రాం అంబాజీరావ్, ఎపీఎం చిట్యాల శ్రీకాంత్, కార్యదర్శి మల్లమ్మ, సీసీలు సంజీవ్, గున్వంత్‌రావ్, దత్తాత్రి, సోంలా, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు అధికారులు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీఎం, ఎంపీవో, సీసీలు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఐకేపీ ఏపీఎం మోహనదాస్ మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇందిర కానుకగా చీరల పంపిణీకి చేపట్టారు. చీరలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖయ అధ్యక్షురాలు శ్రీదేవి, సీసీలు భద్రయ్య, సంతోష తదితరులు పాల్గొన్నారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మహిళలకు ఐకేపీ ఏపీఎం ప్రకాష్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 5721 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీలు మహేష్, వీఓఏలు పాల్గొన్నారు.

హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) పోలీసు స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు, పది వేల రూపాయల జరిమానా విధిస్తూ ఆదిలాబాద్ ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్ మంగళవారం తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. 2019లో సిర్పూర్(టి) పరిధిలోని రైల్వే బ్రిడిజ నిర్మాణ నిమిత్తం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓం ప్రకాష్ తన గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులను తీసుకు వచ్చాడు. పని చేస్తూ నాలుగు నెలలు గడవగా ఓం ప్రకాష్‌కు, బిర్జుకు మధ్య వేతనాల విషయంలో గొడవ కాగా ఓం ప్రకాష్ అక్కడే ఉన్న కత్తితో బిర్జును చాతిలో పొడిచాడు. తోటి వారి సహాయంతో బిర్జును ఆసుపత్రికి తీసుకెళ్లగా అతను మరణించాడు. అప్పటి సిర్పూర్(టి) ఎస్సై మధుకర్ కేసు నమోదు చేశారు. కౌటాల సీఐ మోహన్ దర్యాప్తు చేశారు. డీఎస్పీ వైవీఎస్ సుధీంద్ర చార్జీ షీట్ దాఖలు చేయగా కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్సై ఈశ్వర సింగ్ సాక్షులను హాజరు పరిచారు. పబ్లిక్ ప్రాసికూయటర్ ఎంపీ రమణారెడ్డి సాక్షులను విచారించి నేరాన్ని ధృవీకరించారు. విచారణలో నేరం రుజువు కావడంతో ఎస్సీ అండ్ ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్ నిందితుడైన ఓం ప్రకాష్‌కు జీవిత ఖైదు, పది వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. బాధితుడికి న్యాయం జరిగేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ నితిక పంత్ అభినందించారు.

కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించాలి



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్టేట్ అధికారి సాగర్

రెబ్బెన, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించాలని బెల్లంపల్లి ఏరియా ఎస్టేట్ అధికారి సాగర్ అన్నారు. గోలేటి టౌన షిప్‌లోని భీమన్న స్టేడియంలో డిపార్టుమెంట్ అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం ప్రారంభించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నితయం సాధన చేసి క్రీడాకారులకు ఆరోగ్యంతో పాటు ఆనందంగా ఉంటారని అన్నారు. ప్రతి దినం నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ సమిష్టిగా పోటీల్లో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం గతంలో పతకాలు సాధించిన మహిళా క్రీడాకారణిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి తిరుపతి, అధికారులు ప్రశాంత్, అన్వేష్, నరేష్ పాల్గొన్నారు.

ఎస్పీని సన్మానించిన తుడుందెబ్బ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లా నూతన ఎస్పీగా నితికా పంత్‌ను మంగళవారం తుడుందెబ్బ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా డిసెంబరు 9న జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, మారుతి, భీంరావు, సుదాకర్, భీంరావు, సురేష్, భానుప్రకాష్, భీంరావు, జగన్, యదోరావు పాల్గొన్నారు.

ప్రతిపాదనలు అమలు చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): జన్నారం, కవ్వాల్, లింగాపూర్, పంగిడి మాదరం, ఆసిఫాబాద్ మీదుగా హైదరాబాద్ ఆర్‌ఆర్‌ఆర్ నుంచి నాగ్‌పూర్ ఆర్‌ఆర్‌ఆర్ కారిడార్ రోడ్డు ప్రతిపాదనలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఛైర్మన్ రమేష్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ నుంచి జన్నారం, లింగాపూర్ మీదుగా పంగిడి మాదర హైవే అయితే ఇక్కడి ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాంత్, సురేష్, ప్రశాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కస్తాం

లింగాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కోర్ ఏరియా ప్రాథమిక సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికు తీసుకెళ్లి పరిష్కరిస్తామని జిల్లా ప్రాజెక్టు అధికారి ప్రకాశ్‌రావు అన్నారు. మండలంలోని అటవీశాఖ కోర్ ఏరియా ప్రాంతమైన మోతిపట్టార్ వంకామద్ది1, వంకామద్ది2 మర్కగూడ, పిట్టిగూడ గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, అధికారులతో మంగళవారం సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచందర్, తహసీల్దార్ నాగరాజు, హౌసింగ్ ఏఈ శేశికాంత్ పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయించాలి



మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రికి మెయిల్స్ పంపించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సుభాష్, రవికుమార్, సదాశివుడు, చరందాస్, శ్రీనివాస్, కైలాస్, రాము, మహేష్, జమునదాస్, గోవింద్‌రావు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

లింగాపూర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోడిగూడ గ్రామానికి చెందిన ఐదుగురు అనాథ పిల్లలకు మంగళవారం రాష్ట్ర సేల్స్ అండ్ ఉమేన్ కార్పొరేట్ ఛైర్మన్ వెంకట్ ముండే రూ. 50 యాభైవేలు, నిత్యావర సరుకులు అందజేసి అండగా నిలిచారు. వార్తాపత్రికల్లో ప్రచురితమైన అనాథ పిల్లల విషయం తెలుసుకుని హైదరాబాద్ నుంచి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సతీష్ ముండే, సమాధాన్ డోంగ్రే, అంబేద్కర్ సేవాసంఘం జిల్లా నాయకుడు కాంబ్లే అశోక్, కోలాం సంఘం నాయకులు శంకర్, దత్త తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

సిర్పూర్(టి), నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి కలత ఉన్న విద్యార్థులను పరిశీలించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జగన్‌మోహన్, పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

రెబ్బెన నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోండుగూడ గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి రెబ్బెన సీఐ సంజయ్, ఎస్సై వెంకట కృష్ణ ఆధ్వర్యంలో 60 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రజల సహకారం ఉండాలని చెప్పారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

అదుపు తప్పి 108 వాహనం బోల్తా



బోల్తా పడిన 108 వాహనం

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోవాడ ప్రాంతంలో అదుపు తప్పి 108 వాహనం బోల్తా పడింది. మోవాడ గ్రామానికి చెందిన వ్యక్తి 108 నంబర్‌కు ఫోన్ చేయడంతో సోమవారం రాత్రి రోగి వద్దకు వెళ్తున్న క్రమంలో బాబాపూర్ దాటిన తరువాత ఒకే సారి అడవి పందులు వాహానానికి అడ్డం రావడంతో అదుపుతప్పి రోడ్డు దిగి కిందికి వెళ్లి బోల్తా పడింది. ఆ సమయంలో వాహనంలో డ్రైవర్‌తో పాటు ఈఎంటీ మాత్రమే ఉండడంతో పెన ప్రమాదం తప్పింది. ఆ తరువాత వాంకిడి వాహానానికి సమాచారం ఇవ్వడంతో వారు వెళ్లి రోగిని తీసుకొచ్చి ఆసుపత్రిలో చేర్పించారు. ఎవరికి గాయాలు కాక పోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

బీసీలను మోసం చేసిన కాంగ్రెస్



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటూ కల్లబొల్లి మాటలు చెప్పి బీసీలను మోసం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 27 శాతం నుంచి బీసీ రిజర్వేషన్లను 23 శాతంకు కుదిరించారని, దాన్ని తలదన్నెలా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 13.9 శాతం రిజర్వేషన్ కేటాయించడం దారుణమన్నారు. జిల్లాలో 56 శాతం ఉన్న బీసీలకు 335 గ్రామ పంచాయతీలో కేవలం 20 గారమ పంచాయతీలను మాత్రమే కేటాయించడం ప్రభుత్వంకు ఉన్న చిత్తశుద్ది తెలుస్తోందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలులో కాంగ్రెస చూపించలేక పోతున్నారు. జిల్లాలోని సిర్పూర్ నియోజక వర్గంలో 7.2 శాతం, ఆసిఫాబాద్ నియోజక వర్గంలో 11 శాతం మాత్రమే కేటాయించిందని తెలిపారు. రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పునరాలోచించకుంటే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద్రప్రసాద్, జగదీష్ గొల్ల తదితరులు పాల్గొన్నారు.